విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 8, మే 2025

ముందస్తు అడ్మిషన్లు, పుస్తకాలు విక్రయిస్తున్న విద్యాసంఘాలను సీజ్ చేయాలి

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నారాయణ విద్యాసంస్థల వద్ద ధర్నా

విశాలాంధ్ర- రాయదుర్గం : ప్రభుత్వంనిర్ణయించిన ఫీజులు కాకుండా లక్షల రూపాయలు వసూలు చేస్తున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని, నిబంధనలకు విరుద్ధంగా రకరకాల పేర్లతో గ్రూపులు ఏర్పాటు చేస్తున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు మండిపడ్డారు. బుధవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నారాయణ విద్యాసంస్థల వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం ఆంజనేయులు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే కార్పొరేట్ విద్యాసంస్థలు ముందస్తు అడ్మిషన్లు చేస్తూ తల్లితండ్రులకు మాయమాటలు చెప్పి లక్షల రూపాయలు దండుకుంటున్నారని మండిపడ్డారు. టెక్నో సి బ్యాచ్ ఐకాన్, ఐపిఎల్, ఎంపీఎల్, ఒలంపియాడ్ ఇలా రకరకాల గ్రూపుల పేర్లు ఏర్పాటు చేసి ఒక గ్రూపుకు ఒక్కొక్క ఫీజు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకటవ తరగతికి రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. పుస్తకాలు రూ.9 వేల నుంచి రూ.15వేల వరకు ఒక తరగతికి విక్రయిస్తున్నారని, క్రీడా మైదానం లేకుండా సరైన వసతులు లేకుండా విద్యాసంస్థలు నిర్వహిస్తూ కేవలం ఫీజులు వసూలు చేయడమే ధ్యేయంగా చేస్తున్నారన్నారు. ఇప్పటికే ఆర్డీవోకు అనేక సందర్భాల్లో వినతి పత్రాలు ధర్నాల రూపంలో తెలియజేసినా ఏ ఒక్క విద్యా సంస్థపైన చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు రాజు, ఏఐఎస్ఎఫ్ నాయకులు సంతోష్, యోగేందర్, మంతేష్, నవీన్, పవన్ పాల్గొన్నారు.

కార్పొరేట్ విద్యాసంస్థల్లో దోపిడీ అరికట్టాలి

విశాలాంధ్ర-గుంతకల్లు : పట్టణ వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ముందస్తు అడ్మిషన్లు ఫీజుల దోపిడీ, పుస్తకాల వ్యాపారం అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నారాయణ విద్యాసంస్థల వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కోశాధికారి అఖిల్ కుమార్ ఏఐఎస్ఎఫ్ పట్టణ సహాయ కార్యదర్శి ఫర్హాన్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తున్న విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గం కోశాధికారి అఖిల్ కుమార్ పట్టణ సహాయ కార్యదర్శి ఫర్హాన్ పట్టణ నాయకులు ముస్తఫా, హర్షద్స్, జయరాం, సాయి కృష్ణ, ముత్యర్ మున్నా రేహబెర్, రోహిత్ పాల్గొన్నారు.

నారాయణ తీరు మారదా..?

విశాలాంధ్ర-ఉరవకొండ : నారాయణ విద్యాసంస్థల్లో విచ్చలవిడిగా పాఠ్యపుస్తకాల విక్రయాలు, అక్రమ అడ్మిషన్లను అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్ తెలిపారు. బుధవారం ఉరవకొండలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ వివిధ కోర్సుల పేరిట లక్షల రూపాయల ఫీజు వసూలు చేస్తున్నా రని ఆరోపించారు. పుస్తకాలు, స్కూల్ యూనిఫార్మ్, షూ బెల్ట్ అని చెప్పేసి తల్లిదండ్రులను మోసం చేస్తూ అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని దీనిపైన విద్యాశాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కోశాధికారి రాజు, పట్టణ నాయకులు వీరప్ప, మోహన్, నిరంజన్ సాయి తేజ పాల్గొన్నారు.

కన్నెత్తి చూడని అధికారులు..

విశాలాంధ్ర-అనంతపురం క్రైం : పుస్తకాలతో వేల రూపాయల వ్యాపారం చేస్తున్న నారాయణ విద్యా సంస్థలను సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనంతపురం బస్టాండ్ వద్ద ఉన్న నారాయణ పాఠశాల వద్ద బుధవారం ధర్నా చేపట్టారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి హనుమం తురాయుడు కుల్లాయి స్వామి మాట్లాడుతూ విద్యా సంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాలతో వేల రూపాయల వ్యాపారం చేస్తున్న కూడా విద్యాశాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. టెక్నో, ఒలంపియాడ్, ఈ టెక్నో రకరకాల గ్రూపుల పేరిట ఒక్కో గ్రూపునకు 80 వేల నుంచి లక్ష రూపాయల వరకు ఫీజులు వసూలు చేస్తున్నా జిల్లా విద్యాశాఖ అధికారులు కన్నెత్తి చూడడం లేదని మండిపడ్డారు. డీఈఓ, ఆర్ఐఓ స్పందించి తక్షణమే నారాయణ విద్యాసంస్థలపై ఎంక్వైరీ కమిటీ వేసి ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చందు, నగర అధ్యక్షులు మంజునాథ్, నగర కోశాధికారి నాని, నగర సహాయ కార్యదర్శి నమీర్, ప్రవీణ్, బాబాజాన్, ప్రశాంత్, జగన్, కిరణ్, టాపిక్, సుఫియాన్, సుమన్, వల్లభ, గణేష్ పాల్గొన్నారు.

నిబంధనలను తుంగలో తొక్కిన నారాయణ !

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తూ పుస్తకాలతో వేల రూపాయల వ్యాపారం చేస్తున్న నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం పట్టణంలోని నారాయణ పాఠశాల వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ తాలూక ప్రధాన కార్యదర్శి నవీన్ మాట్లాడుతూ విద్యా సంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాలతో వేల రూపాయల వ్యాపారం చేస్తున్న విద్యాశాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఒక ప్రత్యేక కమిటీ వేసి విద్యాసంస్థలను తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు బాలు సాయి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు హర్షవర్ధన్, అఖిల్ రమేష్, పవన్ పాల్గొన్నారు.

కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-శింగనమల : మండల పరిధిలోని గ్రామ సచివాలయ కేంద్రాలలో కొత్త రేషన్ కార్డులకు నేటి నుంచి దరఖాస్తు చేసుకోవచ్చని శింగనమల మండల తహసిల్దార్ బ్రహ్మయ్య బుధవారం ఆయన ప్రకటనలో తెలిపారు. పౌర సరఫరాల శాఖ కమిషనర్ విజయవాడ మరియు అనంతపురం జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని, కొత్త రేషన్ కార్డు పొందాలన్నా, రేషన్ కార్డులో పేరు మార్చుకోవాలన్నా, హౌస్ హెరాల్డ్ మ్యాపింగ్ తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. రేషన్ కార్డులో కొత్తగా కుటుంబ సభ్యుల పేర్లు ఎక్కించుకోవచ్చని, రేషన్ కార్డు వద్దనుకుంటే తొలగింపునకు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కుటుంబ విభజనలో భాగంగా కొత్త రేషన్ కార్డు మంజూరు చేస్తారని రేషన్ కార్డులో చిరునామా మార్చుకోవచ్చని, తప్పులున్న సరిచేసుకోవచ్చని, చేర్పులు మార్పులు చేసుకోవచ్చన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కూలీలకు రేషన్ కార్డు లేకపోతే కొత్త కార్డుకు దరఖాస్తు చేసుకోవడానికి వీలుంటుందని, మండల వ్యాప్తంగా అర్హులైన వారు కొత్త రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి కేశవ్

విశాలాంధ్ర-ఉరవకొండ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 9వ తేదీన ఉరవకొండ నియోజకవర్గంలో పర్యటిస్తున్న సందర్భంగా ఏర్పాట్లను కలెక్టర్ వినోద్‌కుమార్‌తో కలిసి బుధవారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పరిశీలించారు. వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామం వద్ద హెలిప్యాడ్, హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులు, గ్రామ సభకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో జేసీ శివ్ నారాయణ్ శర్మ, సిఎంఓ కార్యాలయం అధికారులు, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఆర్‌డీటీపై ఆంక్షలు తొలగించకుంటే ఉద్యమాలు ఉధృతం చేస్తాం..

3వ రోజు రిలే దీక్షలో సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్

విశాలాంధ్ర-అనంతపురం : ఆర్‌డీటీపై ఆంక్షలు, అడ్డంకులు విధిస్తే ఉద్యమాలు ఉధృతం చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. ఆర్‌డీటీ ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యువల్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట మూడవ రోజు రిలే దీక్షలకు టివి రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జాఫర్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లోని 21 జిల్లాల్లో సంపూర్ణ సేవలు అందించిన ఆర్టీటీపై కేంద్ర ప్రభుత్వం కక్ష్య సాధింపులకు దిగడం దారుణమన్నారు. పేద ప్రజలకు విద్య, వైద్యం ఆమడదూరంలో ఉండేదని జీవించడానికి ఇల్లు లేక పూరిగుడిసెల్లో నివసించే వారికి అన్నీ తానై ఆదుకొన్న గొప్ప ఘనత ఆర్టీటీకే దక్కుతుందన్నారు. ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యువల్ చేయించడంలో ముఖ్యమంత్రి పాత్ర మొదటిది కావాలన్నారు. అనంతరం తరిమెల రాజు కళాకారుల బృందం ఆర్టీటీ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ సేవలను కీర్తిస్తూ పాడిన పాటలు ఆలోచింపజేసేలా ఆకట్టుకున్నాయి.

జెడ్పీ వైస్ చైర్మన్ వేదాంతం నాగరత్నమ్మ, డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, చామలూరు రాజగోపాల్, పూర్వపు ఆర్‌డీటీ ఉద్యోగులు గోవిందప్ప, శివశంకర్, లేప్రసి సంఘం రామ కృష్ణ రెడ్డి, మాజీ జడ్పీటీసీ రామచంద్ర, జై భీమ్ సేన బికేఎన్ ఆనంద్, హరినాథ్‌రెడ్డి, జై భీమ్ రామాంజినేయులు, ఆశ్రయ కృష్ణారెడ్డి, చంద్ర చెర్ల హరి, మల్లి పల్లి నారాయణ, పవన్ లింగాల, వరకూటి కాటమయ్య, ఉరుముల రాము, పూసల మధు, శేషు, రాజేష్, వసంత కుమార్, సాకే గోవర్ధన్. రామక్రిష్ణ, రాకెట్ల సూర్య నారాయణ, సాకే శ్రీదేవి సంఘీభావం తెలిపారు.

ఆర్‌డీటీ ఎఫ్‌సిఆర్‌ను పునరుద్ధరించాలి

విశాలాంధ్ర-యాడికి : ఆర్‌డీటీ సంస్థపై విధించిన ఎఫ్‌సిఆర్ పునరుద్ధరించాలని కోరుతూ మండల కేంద్రంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో బుధవారం తహసిల్దార్ ప్రతాప్ రెడ్డికు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ ఆ.ర్డి.టి సంస్థ కరువు ప్రాంతమైన అనంతపురం జిల్లాలో స్థాపించబడి గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం నిర్మూలించడానికి విద్య, వైద్యం, పేదలకు ఉమ్మడి జిల్లాలో ఉచితంగా 80 వేల ఇళ్ల నిర్మాణం చేపట్టిందన్నారు. బత్తలపల్లి, కళ్యాణదుర్గం, కనేకల్ క్రాసింగ్‌లలో ఆసుపత్రుల ద్వారా పేదలకు వైద్యసేవలు అందించడంతో పాటు పల్లెల్లో నిరక్షరాస్యులకు విద్యా బోధన కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో చెరగని ముద్ర వేసుకుందన్నారు. అలాంటి సంస్థ ప్రస్తుతం ఇబ్బందుల్లో ఉన్నందున దానిని పునరుద్ధరించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, సిపిఎం మండల కార్యదర్శి బషీర్ అహ్మద్, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఆదినారాయణ యాదవ్, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ సిపిఐ పట్టణ కార్యదర్శి చిన్నకుల్లాయి రెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి మోహన్ సిపిఐ నాయకులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

అల్లూరి సీతా రామరాజు అందరికీ స్ఫూర్తిప్రదాత

కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

విశాలాంధ్ర-అనంతపురం: మన్యం వీరుడు అల్లూరి సీతా రామరాజు బాటలో మనందరం నడవాలని కలెక్టర్ వినోద్ కుమార్.వి పేర్కొన్నారు. బుధవారం ఉదయం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలువేసి ఘనంగా నివాళులర్పించారు. అల్లూరి సీతారామరాజు మన తెలుగు వాడిగా పుట్టడం మనం గర్వించదగ్గ విషయం అన్నారు. గతంలో నేను ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రంపచోడవరం, పార్వతీపురం వివిధ గిరిజన ప్రాంతాలలో పనిచేస్తున్నప్పుడు అల్లూరి సీతారామరాజు తిరిగిన ప్రాంతాలలో సందర్శించినట్లు చెప్పారు. అల్లూరి సీతా రామరాజు 27 ఏళ్లు మాత్రమే జీవించి ప్రజల గుండెల్లో నిలిచిపోయిన గొప్ప వ్యక్తి అని కొనియాడాడు. మొదటి ప్రపంచ యుద్ధం జరిగే సమయంలో పదోన్నతులు, జీతభత్యాలు పెంచడంతో అధికారులు పోటీపడి గిరి సంపదను దోచుకెళ్లే విధంగా బ్రిటిష్ వారికి సహకరించారని, దీంతో ఆ దోపిడీని అరికట్టేందుకు అల్లూరి సీతారామరాజు లాంటి వీరులు తయారవ్వడం జరిగిందని అన్నారు. గిరిజనులు కొండ ప్రాంతాలలో నివసించే వారు చెట్లు, అడవి సంపదను దైవంగా భావిస్తారని తెలిపారు. అల్లూరి సీతారామరాజు పార్వతీపురం నుండి రంపచోడవరం వరకు నడకదారిలో వారి సహచరులతో కలసి పల్లెలలో, గ్రామసభలను ఏర్పాటు చేసి వారి హక్కుల గురించి వారికి తెలియజేసి చైతన్యవంతులు చేశారని, వారి పోరాట ఫలితంగా ప్రస్తుత ప్రభుత్వాలు గిరిజనులకు వివిధ రకాల పథకాల ఫలాలు అందిస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డీఆర్ఓ ఏ.మలోల, జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏఓ అలెగ్జాండర్, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, డీటీడబ్ల్యూఓ రామాంజనేయులు, ట్రైబల్ స్కూల్ ప్రిన్సిపాల్ పార్వతి పాల్గొన్నారు.

ఉపాధి కూలికి పాముకాటు

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలంలో ఉద్దేహాల్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులలో బుధవారం గ్రామానికి చెందిన ఉపాధి కూలీ హెరాన్నూరుస్వామికి పాముకాటు వేసింది. దీంతో స్థానికులు వెంటనే శ్రీధరఘట్ట వైద్యశాలకు తరలించారు. సమాచారం తెలుసుకున్న ఎంపీడీవో విజయభాస్కర్, డిప్యూటీ ఎంపీడీవో దాస్ వెంటనే ఆసుపత్రిని సందర్శించి పాము కాటుకు గురైన హెరాన్నూరుస్వామిని పరామర్శించారు. ఏదైనా చికిత్స కోసం రూ. 2 వేలు ఆర్థిక సహాయం చేసి బళ్లారి ఆసుపత్రికి తరలించారు. ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారని చెప్పారు.

ఆకట్టుకున్న రంగస్థల పౌరాణిక నాటక కళలు..

సత్యమేవ జయతే నిదర్శనం సత్య హరిశ్చంద్రుడు

విశాలాంధ్ర-పామిడి : కదిరిపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి ప్రభుత్వ సృజనాత్మక తెలుగు భాష సాంస్కృతిక శాఖ సహాయ సహకారములతో పామిడి స్వరరాగ నాటకం కళా సమితి ఉచిత శిక్షణాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.దేవరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సత్య హరిచంద్ర అను రంగస్థలం పౌరాణిక నాటక ప్రదర్శనం చూపరులను ఎంతో ఆకట్టుకున్నది.ప్రజల హృదయాలను కుదిపేసినది. రంగస్థల పౌరాణిక నాటక కళలు అంతరించిపోతున్న తరుణంలో నిరుపేద కళాకారులను ఆదుకునే నిమిత్తం తెలుగు నాటక మాసోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తెలుగు భాష సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో పామిడి స్వరరాగ నాటక కళాసమితికి కొన్ని ఉచిత రంగస్థల పౌరాణిక నాటకములు మంజూరు చేసినది.అందులో భాగంగా కదిరిపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి ప్రదర్శించిన సత్యహరిశ్చంద్ర నాటకం కలుషిత మనోభావాల ప్రజలను అసత్యంనకు అపజయము తప్పదని, ఎప్పటికైనా సత్యానికి జయం కలుగునని సత్యమేవ జయతే అను పదము సార్థకమైనట్టు నాటక ప్రదర్శన వల్ల నిరూపితమైనది. ఆ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.దేవరాజు, వీరభద్ర గౌడ్, నారాయణరెడ్డి, పుంజా కృష్ణారావు, నాగార్జున సుధాకర్ మస్తాన్ వన్నూరప్ప, గోరంట్ల, అనితకుమారి, నాగవేణిలు తమ మధురగానంతో పాటు పోటీపడి నటనా చాతుర్యం కణపరచడంతో ప్రజలు వన్సు మోర్లు రూపంలో మరి మరి పాడించుకుని కళాకారులకు కనక వర్షం కురిపించారు. కళాకారులకు గ్రామ పెద్దలు అభిమానులు సన్మానం చేశారు.

ఉగ్రవాదుల పీచమణచిన ఆపరేషన్ సింధూర్

విశాలాంధ్ర-తాడిపత్రి: ఉగ్రవాదులను అంతం చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని విహెచ్పి రాధాకృష్ణ పేర్కొన్నారు. బుధవారం భారత సైనికులు ఆపరేషన్ సింధూర్ ప్రారంభించిన సందర్భంగా వీహెచ్పి రాధాకృష్ణ ఆధ్వర్యంలో యల్లనూరు రోడ్డు సర్కిల్ మీదుగా పోలీస్‌స్టేషన్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి, టపాకాయలు పేల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొద్దిరోజుల కిందట పహల్గాంలో ఉగ్రవాదులు హిందువులను చంపి హిందూ మహిళల బొట్టు తుడిపారు... దీనికి దీటుగా ప్రధాని మోడీ ఆదేశాల మేరకు భారత సైనికులు మంగళవారం రాత్రి ఆపరేషన్ సింధూర్ ప్రారంభించి, ఉగ్రవాది మూలాలను తుదిముట్టించారని పేర్కొన్నారు. భారత రక్షణ వ్యవస్థ ఆపరేషన్ సింధూర్ ద్వారా తన సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిందన్నారు. దేశ భద్రతా వ్యవస్థల్లో ఇది ఒక చారిత్రక మైలురాయి అన్నారు. జవాన్ల త్యాగాలను గుర్తుంచుకోవడం మనందరి భాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్లన్న గారి రామాంజనేయులు వీహెచ్‌పీ నాయకులు రాజశేఖర్ రెడ్డి, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

భారత సైనికుల త్యాగాలకు జయహో

విశాలాంధ్ర-తాడిపత్రి: భారత సైనికులు ఆపరేషన్ సింధూర్ ప్రారంభించి, దిగ్విజయం చేసినందుకు సైనికుల త్యాగాలకు జయహో అని వడ్డెర యువజన సంఘం సభ్యులు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని వడ్డెర యువజన సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వడ్డెర యువజన సంఘం సభ్యులు మాట్లాడుతూ భారత సైనికులు మంగళవారం రాత్రి ఆపరేషన్ సింధూర్ ప్రారంభించి, ఉగ్రవాది ముఖలను దిగ్విజయంగా మట్టి పెట్టినందుకు వడ్డెర సంఘం తరపున సంఘీభావం తెలుపుతున్నామన్నారు. భారత రక్షణ వ్యవస్థ ఆపరేషన్ సింధూర్ ద్వారా తన సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిందన్నారు. ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో భారతదేశం ఎంత నిబద్ధంగా ఉందో ఈ ఆపరేషన్ తెలియజేసింది. దేశ భద్రతా వ్యవస్థల్లో ఇది ఒక చారిత్రక మైలురాయి. ఈ సందర్భంలో భారత రక్షణ వ్యవస్థని గౌరవించటం, జవాన్ల త్యాగాలను గుర్తుంచుకోవడం మనందరి బాధ్యత అన్నారు. రాబోయే రోజుల్లో భారత ప్రజలందరూ తసమన్వయం పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర యువజన సంఘం సభ్యులు పీట్ల శ్రీరాములు, కేతన గంగాధర్, మంజుల యోగేష్, పీట్ల గోవర్ధన రామ్ పాల్గొన్నారు.

ఆపరేషన్ సింధూర్‌ను స్వాగతించిన బీజేపీ నాయకులు

విశాలాంధ్ర-యాడికి : పాకిస్తాన్ ఉగ్రవాదులపై భారత్ వైమానిక మిస్సైల్ ద్వారా జరిపిన దాడులను యాడికి మండల బిజెపి అధ్యక్షులు వద్ది రాజశేఖర్ జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి మురళీకృష్ణ ఎగ్జిట్ నెంబర్ నాగ శేఖర్ కృపాకర్. స్వాగతించారు. బుధవారం రాజశేఖర్ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూరతో ఇండియన్ ఆర్మీ గురి చూసి మరీ ఉగ్రనేతలను ముట్టబెట్టిందని, ఉగ్ర రాక్షసులు కుక్క చావు చచ్చారని పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడికి భరతమాత నుదుటిపై జరిగిన దాడిగా భావించి అందుకే ఆ రక్తాన్ని సింధూరంతో పోల్చుతూ ఈ ఆపరేషన్ సింధూర్ అనే పేరు పెట్టారన్నారు. సింధూర్ అంటే భారత సంప్రదాయంలో ఒక మహిళ భర్త బతికి ఉన్న ప్రతీక, అది ఆమెకు గౌరవానికి,భద్రతకు భార్యగా ఉన్న స్థానానికి చిహ్నంగా భావిస్తారని పేర్కొన్నారు. మన ఆర్మీ పాకిస్తాన్ సరైన గుణపాఠం చెప్పిందన్నారు. భారత్ సైనికులకు నా సెల్యూట్అన్నారు. భారత ఆడపడుచులకు అన్నలాగా ప్రజలకు పెద్దన్నలాగా వ్యవహరిస్తున్న మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి భారత్ ఆర్మీకి అండగా నిలిచి మద్దతు తెలపాలని కోరారు.

బీసీ కుల గణనన నిర్ణయం భేష్

విశాలాంధ్ర-అనంతపురం : కేంద్రం బీసీ కుల గణనను నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం అని చేతి వృత్తి దారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సి.లింగమయ్య పేర్కొన్నారు.బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేకరులతో చేతి వృత్తి దారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సి.వి హరికృష్ణ, రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు సి. నాగప్పలు మాట్లాడుతూ గత 10 సం. రాలుగా కుల గణన చేపట్టాలని ప్రతి పక్ష పార్టీలు, ప్రజా సంఘాలు కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెస్తున్నప్పటికి కుల గణన చేపడితే సమాజంలో విభజన వస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ తీవ్రంగా వ్యతిరేకించారన్నారు. బీహార్‌లో ఆర్ జెడితో కలిసి వున్నపుడు ముఖ్యమంత్రి నితీష్ కుమార్ బిసి కులగణనను చేపట్టి వివరాలు వెల్లడించగా తెలంగాణలో అధికారంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణనను చేపట్టి వివరాలను ప్రకటించడం జరిగిందన్నారు. కర్ణాటక లో కాంగ్రెస్ ముఖ్యమంత్రి సిద్ద రామయ్య కులగణన సర్వేను ఆమోదించారన్నారు .ఇప్పటి దాక మొండిగా తిరస్కరించిన ప్రధాని నరేంద్ర మోడీ ఆలస్యంగా నైనా అంగీకరించడం స్వాగతించాల్సిన విషయం అన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం కుల గణనను చేపట్టాలి.తమ ప్రభుత్వం బి సి ల ప్రభుత్వమని గొప్పలు చెప్పుకునే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రక్క రాష్ట్రం తెలంగాణాలో ప్రభుత్వం బిసిల కులగననను చేపట్టి వివరాలు వెల్లడించినా నరేంద్ర మోడీకి భయపడి ఈ అంశంపై స్పందించలేదన్నారు. ఇప్పటికయినా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కూడా బి సి కుల గణనను చేపట్టడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో చేతి వృత్తిదారుల సమాఖ్య కార్యదర్శి వీరాంజి గౌరవాధ్యక్షులు ఈశ్వరమ్మ నాయి బ్రాహ్మల వృత్తిదారుల సమాఖ్య నగర అధ్యక్షులు గోవిందరాజులు, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వాసవీమాత జయంతి

విశాలాంధ్ర-బొమ్మనహాల్ : మండలంలోని గోవిందవాడ గ్రామంలో శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో బుధవారం వాసవీ మాత జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కన్యకాపరమేశ్వరి దేవాలయాన్ని శోభాయమానంగా అలంకరించారు. ఉదయం సుప్రభాత సేవతో అమ్మవారికి మేలుకొలుపు పాడారు. 101 కలశాలతో గంగాజలం తెచ్చి అమ్మవారిని అభిషేకించారు. అనంతరం వాసవీమాత మూలవిరాట్‌ను పట్టువస్త్రాలు, నగలతో అలంకరించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మహిళలచే ఉయ్యాల కార్యక్రమం చేపట్టారు. సామూహిక కుంకుమార్చన కార్యక్రమంలో సంప్రదాయాన్ని చాటింది. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు లేపాక్షి, సుబ్రమణ్య, వెంకటేష్, రమేష్, త్రినాథ్, నాగరాజు, ఆంజనేయులు పాల్గొన్నారు.

పామిడిలో వాసవి జయంతి

విశాలాంధ్ర-పామిడి : పామిడి వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో బుధవారం వాసవి జయంతి వేడుకలు ఘనంగా చేపట్టారు. ఆలయంలో అభిషేక పూజలు చేసి సర్వ దేవతలను పుష్పాలతో శోభయమానంగా అలంకరించారు. గ్రామోత్సవం చేశారు. మహిళలు అమ్మవారి కళశాలను చేతభూని మంగళ వాయిద్యాలతో ఉత్సవంలో పాల్గొని వేడుకలు నిర్వహించారు. ఏటా వైశాఖమాసం శుద్ధ దశమి రోజున జయంతి నిర్వహిస్తారు. ప్రభుత్వ వైద్యాశాల వైద్యాధికారి కమలాదర్ ప్రసంగించారు. మండల సంఘం అధ్యక్షులు ఉపేంద్ర, ధర్మకర్త సాయిప్రకాష్, విశ్వం, జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు నారాయణమూర్తి, మాజీ అధ్యక్షులు బివి.రత్నమయ్య, నల్లయ్య, నాగార్జున, వాసవి మాతృ మండలి రాజేశ్వరి, నాగవల్లి, కీర్తి పాల్గొన్నారు.

10న క్రికెట్ టోర్నమెంట్ ..

విశాలాంధ్ర-నార్పల : మండల కేంద్రంలో వెంకట్ వకుళ ఫౌండేషన్ ఛాంపియన్ షిప్ కప్ 10వ తేదీ శనివారం ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా వెంకట్ వకుళ ఫౌండేషన్ క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ను వెంకట్ వకుళ ఫౌండేషన్ చైర్మన్ ఆలం వెంకట నరస నాయుడు ఆవిష్కరించారు. ఈ టోర్నమెంట్లో మొదటి బహుమతిగా రూ.50 వేలు, రెండో బహుమతి రూ.25 వేలు ఇవ్వడం జరుగుతుంది. శింగనమల నియోజకవర్గంలో ఆరు మండలాలకు చెందిన యువకులు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సుధాకర్, చంద్రబాబు, నడిమింటి రాము, బొగ్గు నాగార్జున, బొగ్గు నారాయణస్వామి, నడిమిదొడ్డి చంద్ర మోహన్ రెడ్డి, తలారి మహేష్, తలారి వంశీ పాల్గొన్నారు.

ఆరోగ్య ఉప కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర-ఉరవకొండ : మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చిన్న ముస్టూరు ఆరోగ్య ఉప కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబి. దేవి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడ జరుగుతున్న వ్యాధినిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. అనంతరం ఆమె ఉరవకొండ 1వ సచివాలయంలో జరుగుతున్న వ్యాధినిరోధక టీకాల కార్యక్రమం పరిశీలించారు. ఆమె వెంట డిప్యూటీ డెమో త్యాగరాజు, డాక్టర్లు పావని, వినీత వైద్య సిబ్బంది హేమలత, హెల్త్ అసిస్టెంట్ రఘునాథ్, సూపర్వైజర్ శేఖర్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 8, మే 2025

రైతు రుణాలపై యూనియన్ బ్యాంక్ మొండి వైఖరి తగదు

వడ్డీ కట్టించుకుని రెన్యువల్ చేయాలి రైతు సంఘం నాయకులు

విశాలాంధ్ర-బత్తలపల్లి : మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ అధికారులు రైతుల పట్ల మొండిగా వ్యవహరిస్తున్నారని రైతు సంఘం నాయకులు మండిపడ్డారు. క్రాప్ లోన్ రెన్యువల్ చేయడానికి వెళ్లే రైతులతో వడ్డీతో సహా అసలు కట్టాలని బ్యాంక్ అధికారులు ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై రైతు సంఘం నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు స్పందించి, బ్యాంక్ అధికారుల మొండి వైఖరిని నిరసిస్తూ ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. బ్యాంకు ఎదుట ధర్నా నిర్వహించి, అధికారుల తీరును ఎండగట్టారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి వడ్డీ మాత్రమే వడ్డీ మాత్రమే కట్టించుకునే రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య మాట్లాడుతూ రైతుల ఇప్పటికే అనేక కష్టాలు పడుతున్నారని, ప్రభుత్వం వారికి అండగా నిలవాల్సిన ఈ సమయంలో బ్యాంక్ అధికారులు వారిని మరింత ఇబ్బంది పెట్టడం దారుణం అన్నారు. మేము ఈ అన్యాయాన్ని సహించం. రైతులకు న్యాయం జరిగే వరకు మేము పోరాడుతామని రైతు సంఘం నాయకులు కమతం కాటమయ్య చెప్పుకొచ్చారు. రైతులతో కలిసి రైతు సంఘం నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు ధర్నా చేయడంతో యూనియన్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ సరోజ ఠాకూర్, రఘునందన్ హుటాహుటిన బత్తలపల్లి బ్యాంకుకు చేరుకుని రైతులకు పావలా వడ్డీ వచ్చే విధంగా చేస్తామని, వడ్డీ మాత్రమే కట్టి రెన్యువల్ చేసుకునే విధంగా రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు సాకేత్ లక్ష్మన్న, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సాకే రామకృష్ణ, బలవంతం బాలకృష్ణ, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ధర్నా

విశాలాంధ్ర-హిందూపురం : పట్టణంలోని రహ మత్పూర్ సర్కిల్ నుండి మున్సిపల్ ఆఫీస్ వరకు బుధవారం తో పాటు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ధర్నా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ డిజి రమేష్ కమిషనర్ సంఘం శ్రీనివాసులుకు వినతిపత్రం సమర్పించారు. ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ, ఏదైతే 220 మంది వర్కర్ల ఈఎస్ఐ ఈపీఎఫ్ 4,94,000 రూపాయల, సొమ్ము అడ్డదారిలో తీశారని, వారి పైన శాఖా పరమైన చర్య తీసుకోవాలని, రిటైర్డైన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, చనిపోయిన వారి కుటుంబంలో ఉద్యోగం కల్పించాలని, ఎక్స్‌గ్రేషియా పిఎఫ్ సెటిల్మెంట్ పెన్షన్ మంజూరు చేయాలని మున్సిపల్ చైర్మన్, డి.ఈ. రమేష్, కమిషనర్ సంఘం శ్రీనివాసులు వినతి పత్రం ద్వారా డిమాండ్ చేశారు. మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ స్పందించి అడ్డదారిలో సొమ్మును కాచేసిన వారిపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామని, వారిపై శాఖా పరమైన చర్య తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి డి.బాబు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చలపతి, ఏఐవైఎఫ్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ కమల్ భాషా, సిపిఐ హిందూపురం జాయింట్ సెక్రెటరీ ఇస్మాయిల్, ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి మారూతిరెడ్డి, ఆటో యూనియన్ నాయకులు సమీవుల్లా, మున్సిపల్ యూనియన్ నాయకులు అధ్యక్షులు, ముత్యాలప్ప, ఈరప్ప, నవీన్‌కుమార్, వినోద్ కుమార్, వెంకటేష్, మూర్తి, సిద్ధమ్మ, లక్ష్మమ్మ, సురేష్ పాల్గొన్నారు.

దేశ భద్రత దృష్టా పలు ప్రాంతాల్లో మాక్ డ్రిల్

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరంలోని రైల్వేస్టేషన్లో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఆర్డీవో మహేష్, తాసిల్దార్ నటరాజ్, రైల్వే స్టేషన్ మాస్టర్ నరసానాయుడు ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బంది మెడికల్ ఆఫీసర్లు, సిబ్బంది, రెవెన్యూ, జిఆర్పి, ఆర్పిఎఫ్ మాక్ డ్రీల్స్‌లో నిర్వహించారు. అధికారులు మాట్లాడుతూ ఒకవేళ పాకిస్తాన్ మన దేశంపై ప్రతి దాడిచేస్తే ఆ సమయంలో ప్రజలు ఎలా స్పందించాలి, ప్రమాదాలు జరిగితే ఎలా రక్షించుకోవాలి, ప్రమాదాల బారిన పడితే వైద్యులు చేసే ప్రథమ చికిత్సలు తదితర వాటిని వివరించారు. ఆపరేషన్ సింధూరాతో పాకిస్తాన్‌లో భారతసైన్యం ఉగ్రవాదులు హతమార్చారని, అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి రాజు జిఆర్పి సిఐ అశోక్‌కుమార్, వీఆర్ఏ రవి శేఖర్‌రెడ్డి, మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

పెనుకొండ రైల్వే స్టేషన్‌లో ..

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ రైల్వే స్టేషన్‌లో సైనికుల దాడి జరిగే నిమిత్తం ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా బుధవారం మాక్ డ్రిల్ ఏర్పాటు చేశారు, ఆర్డిఓ ఆనందరావు, డీఎస్పీ నర్సింగప్ప, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాఘవన్, తాసిల్దార్ శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ సతీష్, అగ్నిమాపక సిబ్బంది వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ రైల్వే సిబ్బంది పోలీస్ సిబ్బంది ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రజలను చైతన్యవంతులను చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మాట్లాడుతూ భారత పాకిస్తాన్ దేశాల మధ్య వాతావరణం నెలకొందని ప్రజల అప్రమత్తంగా ఉండాలని సూచించారు విమాన దాడుల ముప్పు ఉన్నప్పుడు లేదా మార్వెల్ సమయంలో హఠాత్తుగా తీవ్రమైన శబ్దంతో కూడిన సైరన్‌లు మోగించబడతాయని వెంటనే సురక్షిత ప్రాంతాలకు లేదా బంకర్ల భద్రత గల గదులకు సురక్ష ప్రాంతాలకు వెళ్లాలని, బయట ఉంటే కిందపడుకొని రక్షించుకోవాలన్నారు. అగ్నిప్రమాదం జరిగితే మంటలు ఎలా అదుపు చేయాలని అగ్నిమాపక సిబ్బంది ప్రజలకు తెలిపారు,

విపత్కర పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-నంబులపూలకుంట: దేశంలో జరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో జాతీయ సంస్థల సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ దేవేంద్ర నాయక్, ఎస్సై వలి బాషా పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని జాతీయ సంస్థ ఎన్టీపీసీ సోలార్ సెక్యూరిటీ సిబ్బందికి సీనియర్ మేనేజర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పలు సూచనలు చేశారు. ఏమైనా దాడులు జరిగితే ఎలా స్పందించాలి, ముందుగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో..

విశాలాంధ్ర-కదిరి : పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించినట్లు డీఎస్పీ శివన్నారాయణ స్వామి తెలిపారు. బుధవారం రెవిన్యూ, మండల పరిషత్ సిబ్బంది,ఫైర్ డిపార్ట్మెంట్, రైల్వే పోలీస్, మహిళా పోలీస్ సంరక్షణ కార్యదర్శులు అధికారుల సమన్వయంతో రైల్వే స్టేషన్ లో మాక్ డ్రిల్ నిర్వహించారు. ప్రయాణ సమయంలో ప్రజలు అనుమానితుల పట్ల అప్రమత్తంగా ఉంటూ తమ గమ్యాన్ని చేరుకోవాలని సూచించారు. ఆర్డీఓ ఎస్ఎస్ శర్మ, ఎంపీడీఓ పోలప్ప, పట్టణ సీఐ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

లేపాక్షిలో ..

విశాలాంధ్ర-లేపాక్షి : వీరభద్రస్వామి దేవాలయం ఆవరణలో బుధవారం సాయంత్రం భారత్-పాకిస్తాన్ యుద్ధం దృష్ట్యా ముందస్తు చర్యల్లో భాగంగా మాక్ డ్రిల్ నిర్వహించారు. పౌరరక్షణ పద్ధతులపై మాక్ డ్రిల్ ఏర్పాటు చేసారు. ఉగ్రవాదులు దాడులు చేస్తే ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టాలి, వారిని ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సౌజన్యలక్ష్మి, ఎంపీడీఓ నరసింహ మూర్తి, యస్ఐ నరేంద్ర, ఎంఈఓ నాగరాజు, మెడికల్ ఆఫీసర్ వెంకటచిరంజీవి, సచివాలయ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రేపు ముఖ్యమంత్రి రాక

పటిష్ట భద్రత కల్పించండి : కలెక్టర్

విశాలాంధ్ర-పుట్టపర్తి: విమానాశ్రయంలో పటిష్ట భద్రత చర్యలు చేపట్టాలని కలెక్టర్ టీఎస్ చేతన్, ఎస్పి రత్నలు పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తి విమానాశ్రయంలో ఈనెల 9వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టపర్తి విమానాశ్రయం నుండి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారు. ఈ మేరకు ముందస్తు ఏర్పాట్లపై విమానాశ్ర యంలో సంబంధిత అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. విమానాశ్రయాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి పర్యటనలో పొరబాట్లు జరగకుండా జాగ్రత్తగా మీ విధులు నిర్వర్తించాలని తెలిపారు, ముఖ్యంగా పోలీస్ శాఖ, ఆర్ అండ్‌బి, హెల్త్, అగ్నిమాపక శాఖ, అంబులెన్సులు సిద్ధంగా ఉండాలని తెలిపారు, 9వ తేదీ విజయవాడ విమానా శ్రయం నుండి బయలుదేరి ఉదయం పుట్టపర్తి విమానాశ్రయానికి 10.50 నిమిషాలకు చేరుకుంటారు. అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్లో ఉరవకొండ నియోజకవర్గం బయలుదేరి వెళ్తారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రత్న, ఆర్డీవో సువర్ణ, తాసిల్దార్ కళ్యాణ్, డీఎస్పీ విజయ్‌కుమార్, సిఐ సునీత, పుట్టపర్తి విమానాశ్రయ అధికారి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

వేసవి శిక్షణ కార్యక్రమాల తనిఖీ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్ లో గల ప్రధాన పౌర శాఖ గ్రంథాలయంలో 9వ రోజుఉచిత వేసవి శిక్షణ శిబిరాలు గ్రంథాలయ ముఖ్య కార్యదర్శి రమా ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రంథాలయంలో నిర్వహిస్తున్న ఈ ఉచిత శిక్షణా శిబిరాలను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్తుకు బాట వేయాలని తెలిపారు. ప్రతిరోజు అనుకూల సమయంలో గ్రంథాలయంలో వివిధ రకాల పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పెంచుకోవాలని తెలిపారు. అనంతరం వెన్నెల టీచర్ చే తెలుగు కథలు చెప్పడం ఇంగ్లీష్ గ్రామర్ పిల్లలకు బోధించడం జరిగిందన్నారు. ధ్యాన యోగం కూడా శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఈ శిబిరం జూన్ 6వ తేదీ వరకు ఉంటుందన్నారు. కార్యక్రమంలో రమణ నాయక్, సత్యనారాయణ, శివమ్మ, గంగాధర్, పాఠకులు పాల్గొన్నారు.

తెల్లదొరలకు సింహస్వప్నం అల్లూరి సీతారామరాజు

విశాలాంధ్ర-లేపాక్షి: లేపాక్షిలోని తాహసిల్దార్ కార్యాలయం లో బుధవారం ఉదయం విప్లవ వీరుడు, బ్రిటిష్ వారిని గడగడలాడించిన అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తహసిల్దార్ సౌజన్యలక్ష్మి మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ చరిత్రలో తెల్లదొరలకు సింహస్వప్నంగా నిలిచిన పోరాటా యోధుల్లో అల్లూరి సీతారామారాజు ఒకరని తెలిపారు. అల్లూరి జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్యోద్యమంలో ఓ అధ్యాయమన్నారు. రెవెన్యూ సిబ్బంది. రైతులు పాల్గొన్నారు.

కురుబ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ఇస్తాం

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని కురుమ కులానికి చెందిన పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేస్తామని యువజన ఉద్యోగుల సంఘం వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతిలో 500 మార్కులు పైబడిన వారు, ఇంటర్మీడియట్‌లో 900 మార్కులు పైబడిన విద్యార్థులు మే నెల20వ తేదీ లోపల కుల ధ్రువీకరణ పత్రము, మార్కుల జాబితా జిరాక్స్‌లను యశోదమ్మ, వకీలు పెద్దయ్య కురుబ కళ్యాణమండపం, ధర్మవరం చిరునామాకు అందజేయాలన్నారు. అదేవిధంగా ఐఐటీ ఇంజనీరింగ్, నీట్ ఎంబీబీఎస్‌లో సీట్లు సాధించిన విద్యార్థులు, గ్రూప్ వన్, గ్రూప్ టు తదితర ప్రభుత్వ ఉద్యోగం సాధించిన వారందరికీ సన్మానం చేస్తామన్నారు. (మా ద్వారా సమాచారం ఇచ్చిన వారికి మాత్రమే) మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 990 8387330 లేదా 9491867165కు గాని 9440808732 కు సంప్రదించాలని తెలిపారు.

ఘనంగా వీరబ్రహ్మం స్వామి ఆరాధన

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని ఎర్రగుంటలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ పురములో గల వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో స్వామి వారి ఆరాధన మహోత్సవాలు ఘనంగా నిర్వహించు కున్నారు. ఈ సందర్భంగా పురోహితుల లక్ష్మీనారాయణ గణపతి పూజ, నవగ్రహాలు, శివునికి, అభిషేకం, వీర బ్రహ్మం విగ్రహానికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వెయ్యి మందికి పైగా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పురోహితులు వీరబ్రహ్మం చరిత్ర, వారి మహిమలను ప్రజలకు వివరించారు. ఎర్రగుంట, ఎల్సికుపురం ప్రజలు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలందిస్తాం..



విశాలాంధ్ర-ధర్మవరం: నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరఫున మెరుగైన సేవలు అందిస్తామని ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన తుంపర్తి పరమేష్ తెలిపారు. ఎన్జీవో హోంలో విలేకరులతో మాట్లాడుతూ తాను టిడిపి హయాంలో ప్రజలకు ఎటువంటి సేవలు చేయలేకపోయానని, నా ఇష్టంతో నేను కాంగ్రెస్ పార్టీలో చేరానని, ఇందుకు సహకరించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ, మాజీ ఎమ్మెల్యే చెన్నారెడ్డి కుమార్తె ఉమా, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీని గ్రామీణ స్థాయి నుంచి పట్టణ సాయి వరకు అభివృద్ధి పరిచేలా తనవంతు కృషి చేస్తానని తెలిపారు. తదుపరి పహల్గామ్‌లో మృతి చెందిన వారికి సంతాపం తెలుపుతూ నివాళులర్పించారు. పాకిస్తాన్‌కి బుద్ధి చెప్పే వరకు గట్టి చర్యలు చేపట్టాలని ప్రధాని మోడీని కోరారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెనువెంటనే చర్యలు చేపట్టి ఆర్టిటి సంస్థను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సురేష్, పతి, రాజు, మురళి పాల్గొన్నారు.

ఘనంగా రవీంద్ర ఠాగూర్ జయంతి

విశాలాంధ్ర-గుత్తి : పట్టణంలోని ఫుట్‌బాల్ క్రీడా మైదానం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల భవనంలో ప్రెసిడెంట్ అబూబాకర్, అదనపు కార్యదర్శి జెన్నే కుల్లాయిబాబు ఆధ్వర్యంలో బెంగాల్ కవి రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి, అల్లూరి సీతారామరాజు వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్ర నాథ్ ఠాగూర్,అల్లూరి సీతారామరాజు చిత్రపటాలకు అదనపు కార్యదర్శి జెన్నే కుల్లాయిబాబు, సెక్రెటరీ రామ్ మోహన్ పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ రవీంద్ర నాథ్ ఠాగూర్ భారత దేశానికి జాతీయ గీతాన్ని అందించారని ఈయన గీతాంజలి కావ్యానికి నోబెల్ బహుమతి అందు కున్నాడని చెప్పారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలు తెల్ల దొరల చేతిలో అనేక దూరాగతాలను, దోపిడీలకు, అన్యాయాలకు, అత్యాచారాలకు గురవుతున్నాడని అల్లూరి సీతారామరాజు కన్నెర్ర చేసి బ్రిటీషర్లను గడగడలాడించారని కొనియాడారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ అబూబాకర్, సెక్రెటరీ రామ్ మోహన్,, లక్ష్మి నారాయణ రెడ్డి, చెన్నారెడ్డి, నారాయణ శెట్టి, గోవిందప్ప, దేవదాసు పాల్గొన్నారు.

స్మశానవాటిక ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర-గుడిబండ : మండల కేంద్రంలోని ఆర్యవైశ్య లకు స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని డిప్యూటీ తహశీల్దార్ కళ్యాణ్ చక్రవర్తికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జయప్రకాష్, ఉపాధ్యక్షుడు కృష్ణన్న, కార్యదర్శి శ్రీధర్, యూత్ ప్రెసిడెంట్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వాహనం ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర- చిలమత్తూరు : మండల పరిధిలోని కొడికొండ చెక్ పోస్ట్ జాతీయ రహదారిలో గుర్తు తెలియని వాహనం ఢీకొని యువ కుడు మృతి చెందాడు. బెంగళూరు జాతీయ రహదారి కొడికొండ చెక్ పోస్ట్ సమీపంలోని ప్రీతి డెవలపర్స్ వద్ద పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కొడికొండకు చెందిన సింహాద్రి (21) ఉద్యోగరీత్యా ఉదయాన్నే పనికి వెళుతుండగా మార్గమధ్యంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొనింది. ఈ ప్రమాదంలో సింహాద్రి అక్కడక్కడ మృతి చెందాడు. దర్యాప్తు చేస్తున్నామన్నారు.

టీడీపీ కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షలు అందించిన పరిటాల శ్రీరామ్

విశాలాంధ్ర-ధర్మవరం : మండల పరిధిలోని రేగాటిపల్లి పంచాయతీలోని సీతారాంపల్లి గ్రామానికి చెందిన మారుతి జనవరి 11న రోడ్డులో మరణించారు. ఈ మేరకు ఆ టిడిపి కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల ఇన్సూరెన్స్ సహాయం రూపంలో గల చెక్కును పరిటాల శ్రీరామ్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మృతి చెందిన మారుతి గత కొన్ని సంవత్సరాలుగా టీడీపీకి సేవలందించారని తెలిపారు. అనంతరం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. టిడిపి అన్నివేళలా అండగా ఉంటుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీలో సభ్యత్వం అంటే కుటుంబానికి ఒక భరోసా అని తెలిపారు. కేవలం వంద రూపాయలు కడితే రూ.2 లక్షల సహాయం అందుతుందని, ఇప్పుడు దానిని రూ.5 లక్షలకు పెంచారని ఈ ఘనత నారా నారా లోకేస్‌కే దక్కిందని తెలిపారు.

వేసవిలో లోతు దుక్కులు చేసుకోవాలి

విశాలాంధ్ర-నంబులపూలకుంట : రైతులు ఖరీఫ్ సీజన్ లో పంటలు సాగు చేయడానికి ఈ వేసవిలో తొలకరి వర్షాలు పడిన వెంటనే లోతు దుక్కులు చేసుకుంటే ఎన్నో ప్రయోజనాలు ఉంటా యని వ్యవసాయ అధికారి లోకేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వ్యవసాయ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఐదు లేదా ఏడు రెక్కలు బాతు కాళ్ళ నాగలితో లోతు దుక్కులు చేసినట యితే వేసవిలో కురిసిన వర్షపు నీరు అంతా భూముల్లోకి ఇంకి కలుపు మొక్కలైన తుంగ గరిక వేర్లు, దుంపలు ఎండ వేడిమికి గురై చనిపోతాయని, తెగుళ్లు చీడపీడలు నివారించవచ్చన్నారు.

ప్రభుత్వాసుపత్రిని తనిఖీ చేసిన డీఎం అండ్ హెచ్‌ఓ

విశాలాంధ్ర-అగళి : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్యాధికారిణి ఫైరోజా బేగం తనిఖీ చేసారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధులకు పట్ల అప్రమత్తంగా ఉండిరోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారిణి ఫైరోజా బేగం వైద్యాధికారులను ఆదేశించారు. వారు రోగుల వివరాలను ఆసుపత్రి సిబ్బంది పనితీరు మందుల వివరాలను డాక్టర్ గాయత్రిని అడిగి తెలుసుకున్నారు, మందుల గదికి వెళ్లి రిజిస్టార్లను పరిశీలించారు. గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత మురుగునీరు నిల్వ ఉండకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఆశ వర్కర్ల పనితీరు, గ్రామాలలో ఏఎన్ఎంల వైద్య సేవలు తదితర అంశాలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని జిల్లా విద్యాధికారి వెంట డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ మంజువాణి, ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ గాయత్రి పీహెచ్ఎన్ లక్ష్మీదేవి జయమ్మ, ఏఎన్ఎంలు స్టాఫ్ నర్స్, ఫార్మసిస్ట్ ఆరోగ్య కార్యకర్తలు రాజు,భూషణ్ నాయక్ తదితరులు ఉన్నారు.

తగ్గుముఖం పట్టిన అతిసార

పరిశుభ్రత పాటించిన అధికారులు

విశాలాంధ్ర-రొళ్ల : మండలంలోని జీ.జీ హట్టి గ్రామంలో సోమవారం నుండి అతిసారా ప్రబలి మంగళవారం 24 మంది అస్వస్థకు గురయ్యారు. బుధవారం నాటికి మరో ఏడుగురు వ్యాది బారిన పడి చికిత్స పొందుతున్నారు అందులో నాలుగేళ్ల మధులత కు వ్యాధి తీవ్రత కావడంతో కర్ణాటక రాష్ట్రం కొరటగేరి ఆసుపత్రికి తరలించారు. మరో ఆరు మందిలో ఇద్దరు రొళ్ల ఆసుపత్రికి రేపర్ చేశారు మరో నలుగురు గ్రామంలోని వైద్య శిబిరంలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా అధికారులు పరిశుభ్రతలో భాగంగా మురుగును తొలగించి దోమల మందును పిచికారి చేశారు. మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్యే గుండుమల తిప్పేస్వామి అతిసారా వ్యాధితో మంగళవారం మృతి చెందిన చిన్నారి కుటుంబాన్ని పరామర్శించి మీకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. గ్రామంలో కొత్త బోరు బావి తవ్వించి శుద్ధ జల కేంద్రం ఏర్పాటుచేసి నీరు అందిస్తామని తెలిపారు, అదేవిదంగా ఇంటింటికీ మరుగుదొడ్డి నిర్మించి ఇస్తామని తెలిపారు. అతిసార అదుపులోకి వచ్చేంత వరకు వారం రోజులపాటు వైద్య సిబ్బంది గ్రామంలోనే ఉండాలని వారికి సూచనలు సలహాలు ఇచ్చారు.ప్రజల కూడా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసర పరిశుభ్రత పాటించాలని ప్రజలకు సూచించారు.అనంతరం రోళ్ళ ఆసుపత్రిలో అతిసారాతో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి మీరు ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్ హెచ్‌ఓ పేరోజి బేగం, డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ మంజువాణి, డీఎల్‌పీఓ శివనారాయణ రెడ్డి, తహసీల్దార్ షేక్షావలి, ఎంపీడీవో రామారావు, మడకశిర సీఐ రాజ్ కుమార్, ఎస్సై వీరాంజనేయులు వైద్యాధికారి సౌందర్య, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మడకశిర మార్కెట్ యాడ్ చైర్మన్ బి.ఎస్ గురుమూర్తి కుంచిటిగా ఒక్కలిగా రాష్ట్ర సాధికార కన్వీనర్ వి.ఎం పాండురంగప్ప, టీడీపీ మండల కన్వీనర్ దాసిరెడ్డి, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి జి.కె ఈరన్న యూనిట్ ఇన్‌చార్జి హేమంత్ కుమార్,క్లస్టర్ ఇంచార్జ్ భరత్ నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షుడు బాలకృష్ణ, మురళి స్కూల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ యోగా నంద్, పంచాయతీ కార్యదర్శి శ్రీనాథ్, పరమేష్ ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా వాసవి మాత జయంతి

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని కెపిటి వీధిలోగల వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతి మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించామని ఆర్యవైశ్య సంఘము, వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ కమిటీ పేర్కొన్నారు. ఉదయం సుప్రభాత సేవ, గణపతి పూజ, నవగ్రహ ఆరాధన , కలశ స్థాపన పంచామృతాభిషేకం, పాండురంగ స్వామి దేవాలయం నుండి మంగళ వాయిద్యాలతో వాసవి మహిళా మండలి ఆధ్వర్యంలో మహిళలచే కలశములు ఊరేగింపు, ఉత్సవ విగ్రహానికి పాలాభిషేకం, శాశ్వత ఉభయదాతలచే వాసవి మాత హోమం, భక్తి గీతాలాపన, ఉయ్యాలోత్సవం నిర్వహించారు. ఉయ్యాలోత్సవ పూజకు శాశ్వత ఉభయ దాతలుగా వాసవి మహిళా మండలి వారు వ్యవహరించారు. అన్నదానం నిర్వహించారు.

వాసవి మాతకు విశేష పూజలు

విశాలాంధ్ర-బుక్కపట్నం: మండల కేంద్రంలో కన్యక పరమేశ్వరి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే వాసవి మాత మూలవిరాట్‌కు విశేష పూజలు ప్రత్యేక అభిషేకాలు ప్రత్యేక పూలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు కోట సత్యం, కొత్తచెరువు రూరల్ సురేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు ప్రశాంత్ కుమార్, పట్టాభి నాగరాజు, నాగభూషణం, మధు, మహేష్, తలం మల్లికార్జున పాల్గొన్నారు.

వేడుకగా అమ్మవారి ఊరేగింపు

విశాలాంధ్ర-రొళ్ల: స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయములో బుధవారం శ్రీ వాసవి జయంతి,ఉత్సవ వేడుకలను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. అర్చకులు వేకువజాము నుండే అమ్మవారికి సుప్రభాత సేవాలు అభిషేకాదులు నిర్వహించి వివిధ రకాల పూలమాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు102 గోత్రములకు తాంబూల సమర్పణ, సామూహిక అర్చన నిర్వహించారు. పానకము,పెసర పప్పు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం నాలుగు గంటల నుండి పురవీధుల గుండా కన్యకా పరమేశ్వరి అమ్మవారిని రథంలో కూర్చోబెట్టి మేళతాళాలు మంగళ వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించారు.

ముగిసిన గుట్టే లక్ష్మీదేవి జలాధి ఉత్సవం...

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని పిల్లిగుండ్లు గ్రామంలో వెలసిన గుట్టే లక్ష్మీదేవి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించి ముగించారు. 12 ఏళ్ల తరువాత నిర్వహించిన ఉత్సవాలను గుట్టే లక్ష్మి జాతర మహోత్సవ సమితి,పిల్లిగుండ్లు ఆర్ కె ఫౌండేషన్ ఫర్ అసోసియల్ వెల్ఫేర్ అధినేత రామక్రిష్ణ ఆధ్వర్యంలో ఘనంగా చేపట్టారు. ఈ ఉత్సవాలకు స్పటికపురి మహా సంస్థనపు గురుగుండా బ్రహ్మేశ్వర స్వామి పిఠాధిపతి పరమపూజ్య జగద్గురు నంజావదూత మహా స్వామీజీ,ఏలేరాంపురం పిఠాధిపతి శ్రీ హనుమంతనాథ స్వామీజీ,హొసదుర్గ శాంతవీర స్వామీజీతో పాటు మాజీ మంత్రి హెచ్.బి నరసేగౌడ,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,మడకశిర నియోజకవర్గ కుంచటిగా వక్కలిగా అధ్యక్షులు జడ్పీటీసీ అనంతరాజు మణ్ణిన నరసింహయ్య,నగర సభ సభ్యులు రాము మురళిదర్ హలప్ప అర్చకులకు 7 మంది బండి కారరులకు, గ్రామస్థులకు లక్ష్మీదేవాలయం, నిడగళ్లు శులదీరన్నా స్వామి ట్రస్ట్‌లోని పదాధికారులకు ఉత్సవాల్లో పాల్గొన్న అన్ని పార్టీలు నాయకులు హాజరై విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆర్ కె ఫౌండేషన్ అధినేత రామక్రిష్ణ ధన్యవాదాలు తెలిపారు.

ఆర్ కె ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు.. పిల్లిగుండ్లు గ్రామంలో మూడు రోజులపాటు నిర్వహించిన లక్ష్మీదేవి ఉత్సవాల్లో భాగంగా ఆర్ కె ఫౌండేషన్ ఫర్ సోసియల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఉత్తమ ప్రతిభ కనపరచిన 120 మంది విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందించి ఘనంగా సన్మానించారు..

కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-అమడుగూరు : మండల వ్యాప్తంగా ఉన్న రేషన్ కార్డు లబ్ధిదారులు బియ్యం కార్డు కు సంబంధింత సేవలు పునః ప్రారంభించడం జరిగింది. ఈ సేవలు ఈ నెల 7 తేదీ నుండి మొదలుకొని నెల ఆఖరు వరకు దరఖాస్తు చేసుకోవడానికి గడువు ఉంటుందని రేషన్ కార్డు లో మార్పులు చేర్పులకు సంభందించి 7 సేవలు అందుబాటులోకి ప్రభుత్వం తీసుకు వచ్చిందని, 1.కొత్త రైస్ కార్డు, 2.రైస్ కార్డులో సభ్యుల జోడింపు, 3.రైస్ కార్డు విభజన, 4.రైస్ కార్డు నుండి సభ్యుల తొలగింపు, 5.రైస్ కార్డులో చిరునామా మార్పు, 6.రైస్ కార్డులో తప్పు ఆధార్ సీడింగ్, 7.రైస్ కార్డు సరెండర్, పై అన్ని సేవలు అర్హులైన లబ్ధిదారులు సంబంధిత గ్రామ సచివాలయాలలో దరఖాస్తు ప్రక్రియ చేసుకోవచ్చునని పౌరసరఫరాల శాఖ క్యూఆర్ కోడ్‌తో స్మార్ట్ రేషన్ కార్డులు జారీ చేయనుందని, క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే 6 నెలల రేషన్ వివరాలు స్మార్ట్ కార్డులో కుటుంబసభ్యుల పేర్లు స్పష్టంగా కనిపిస్తాయని,స్మార్ట్ కార్డుతో దేశంలో ఎక్కడైనా రేషన్ తీసుకునే వెసులుబాటు ఉంటుందని మండలంలో మొత్తం 9734 రేషన్ కార్డుదారులకు గాను 8213 మంది కార్డుదారులు ఈ-కేవైసీ పూర్తి చేసుకున్నారు, మిగిలిన 1521 మంది కూడా ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని, ఈ నెలతో గడువు ముగిస్తుంది, కనుక ఇతర రాష్ట్రాలలో జిల్లాలలో ఎక్కడ ఉన్న తప్పనిసరిగా ఈ కేవైసీ చేసుకోవాలని, ఈకేవైసీ చేసుకోని వారికి రేషన్ కట్ ఔతుంది అని తహసీల్దార్ రామనాథరెడ్డి, సీఎస్‌డీటీ రమాదేవి తెలియజేసారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 08, మే 2025

రైతుల పట్ల నిర్లక్ష్యంగా
వ్యవసాయ అధికారులు

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్ మండలం పరిధిలోని రైతులు తమ పొలాలలో సాగు చేసిన పంటను ఈ క్రాపింగ్ చేసే విధానంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి రైతులకు చెప్పకుండా తూతూ మంత్రముగా చేశారని మండల రైతులు ఆరోపించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ప్రతి ఏటా పంట వేసిన నెలలోపే పొలాల దగ్గరికి వచ్చి వ్యవసాయ అధికారులు సిబ్బంది ఈ క్రాపింగ్ బుకింగ్ చేసుకునేవారు. ఈసారి అవేమీ పట్టనట్టు కేవలం బడా రైతులు కొంతమంది పేర్లే ఈ క్రాపింగ్ చేయడంపై వ్యవసాయ అధికారులపై పలు అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు రైతులు. ఈ క్రాపింగ్ నమోదు కాలేకపోవడం వలన పండించిన వరి ధాన్యాన్ని కొనేవాడే దిక్కు లేక రైతుల విలువలాడుతున్నారు . వరి కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే గత పది రోజుల క్రితం అట్టహాసంగా ప్రారంభించిన ఓరి ధాన్యాన్ని పట్టడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పండించిన పంటను బహిరంగ మార్కెట్లో 1900 ఉండగా ప్రభుత్వము 2350 రైతుల వద్ద పడతామని ప్రకటించడంతో. రైతులు ప్రైవేట్ వ్యక్తులకు పంటను అమ్మకుండా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ప్రభుత్వ హై స్కూల్ మేధానములో వేళ్ళ బస్తాల వరి ధాన్యాన్ని గ్రౌండ్ అంతా ఆరబోసుకున్నారు. వరుణుడు పగ పట్టి వర్షం వచ్చిందంటే వేళ్ళ బస్తాలు గంగార్పణం కావాల్సిందే రైతులు నట్టేట మునిగినట్లే రైతు పండించిన ప్రతి బస్తాన్ని ఈ క్రాపింగ్ తో సంబంధం లేకుండా వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని మండల రైతులు డిమాండ్ చేస్తున్నారు.

ఘనంగా అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-లేపాక్షి: లేపాక్షిలోని తాహసిల్దార్ కార్యాలయంలో బుధవారం ఉదయం విప్లవ వీరుడు, బ్రిటీష్ వారిని గడగడలాడించిన అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సౌజన్యలక్ష్మి మాట్లాడుతు స్వాంత్రోద్యమ చరిత్రలో తెల్లదొరలకు సింహస్వప్నంగా నిలిచిన పోరాటా యోధుల్లో అల్లూరి సీతారామారాజు ఒకరని తెలిపారు. అల్లూరి జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ద్యమంలో ఓ ఆధ్యామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది. రైతులు పాల్గొన్నారు.

చినుకు పడితే చీకటే..
దోమలతో రాత్రంతా జాగారమే

విశాలాంధ్ర-శింగనమల: శింగనమలలో చినుకు రాలితే చీకటిమయమైపోతుంది, కరెంట్ కట్ అవుతుందని, కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో అర్థం కాని పరిస్థితులు అలముకున్నాయని, విద్యుత్ కోతలతో ప్రజలు సతమతమ వుతూ తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నామని, గత పది రోజులు నుండి ఉక్కపోతలతో విలవిలలాడుతున్నామని, కరెంటు పోతే ఎవరితో చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి తయారయ్యిందని, శింగనమలలో విద్యుత్ అధికారులు ఉన్నారా? లేదా? అన్నది అర్థం కాకుండా ఉన్నదని, పగలు,రాత్రి వేళల్లో ఏ సమయంలో ఉంటుందో ఏ సమయంలో పోతుందో ఎవరికీ అంత పట్టదని, రాత్రి వేళల్లో కరెంటు పోతే దోమల బెడతతో జాగారం చేయాల్సి వస్తుందని సింగనమల మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, మా బాధలు మా గాధలు ఎవరితో చెప్పుకో వాలో, దిక్కు తెలియక సతమత మౌతున్నామని, కరెంటు బిల్లులు చూస్తే అదరగొడుతున్నాయని కానీ కరెంట్ సక్రమంగా లేక ఇబ్బందులు ఎదుర్కొంటుంటే పట్టించుకుండే నాథుడే కరువయ్యారని మండిపడుతున్నారు, ఇప్పటికైనా విద్యుత్ అధికారులు సక్రమంగా నాణ్యమైన విద్యుత్తును అందించాలని ప్రజలు కోరుతున్నారు.

క్రిస్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అగాపేలో అన్నదానం

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని, కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న ఆగాపే ఆశ్రమంలో యాడికి మండల నూతనంగా క్రిస్టియన్ అసోసియేషన్ (వై.ఎం.సి.ఎ పాస్టర్స్) బృందం నూతనంగా అసోసియేషన్ ఏర్పాటు చేసిన సందర్భంగా ఆశ్రమంలోని నిరాశ్రయులకు పాస్టర్స్ అంతా కలసి బుధవారం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, ఫాదర్ బత్తుల ప్రసాద్ రెవ.పాస్టర్ బి.ప్రసాద్, జాన్ సుధాకర్,పాస్టర్ రవి, పాస్టర్ చంద్రసేన,అసోసియేషన్ మెంబెర్స్ హాజరైయ్యారు.

ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ఉరవకొండ : పట్టణంలో శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో బుధవారం వాసవీ మాత జయంతి వేడుకలను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ నేపథ్యంలో కన్యకాపరమేశ్వరి దేవాలయాన్ని శోభాయామానంగా అలంకరించారు. ఉదయం సుప్రభాత సేవతో అమ్మవారికి మేలుకొలుపు పాడారు. అనంతరం వాసవీ మాత మూలవిరాట్‌ను పట్టు వస్త్రాలు, నగలతో అలంకరించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం పల్లకిలో ఊరేగించారు. మహిళలచే ఉయ్యాల కార్యక్రమం చేపట్టారు. సామూహిక కుంకుమార్చన కార్యక్రమంలో సంప్రదాయాన్ని చాటింది. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఉపాధి పనుల పరిశీలన

విశాలాంధ్ర-బొమ్మనహాల్ : మండలంలోని శ్రీధరఘట్ట గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను బుధవారం బొమ్మనహాల్ ఎంపీడీవో విజయభాస్కర్, డిప్యూటీ ఎంపీడీవో దాస్ పరిశీలించారు. కూలీలతో మాట్లాడి, పనితగ్గ వేతనం, సకాలంలో బిల్లులు అందుతున్నాయా అని ఆరాతీశారు. సమయవేళలు పాటించి, కొలతల ప్రకారం పనిచేస్తే కూలి గిట్టుబాటు అవుతుందని చెప్పారు. ఉపాధి కూలీలకు వేతనాలు సకాలంలో అందజేస్తున్నామని, అర్హత ఉన్న వారందరూ ఉపాధి పనుల్లో పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివన్న, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రచార విభాగం కార్యదర్శిగా

విశాలాంధ్ర-కణేకల్లు: మండల పరిధిలో ఉన్న ఎర్రగుంట గ్రామానికి చెందిన రామిరెడ్డి జిల్లా ప్రచార విభాగ కార్యదర్శిగా ఎన్నుకున్నందుకుగాను అనంతపురం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని రాయదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కనేకల్ మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలో అమ్మవారి శాలలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. యాడికి అమ్మవారి శాలలో అమ్మవారికి ప్రత్యేకంగా చేపించిన వజ్రాల చీరను అలంకరించారు. ఉదయం 5 గంటలకే సుప్రభాత సేవ 101శాలతో శ్రీశ్రీశ్రీ లక్ష్మీ భూదేవి సమేత చెన్నకేశవ స్వామి గుడి వద్దకు ఆర్యవైశ్య మహిళలందరూ కలశాలు తీసుకొని స్వామి వారి ఆశీర్వాదం తీసుకొని అమ్మవారికి పంచామృతాభిషేకము లలితా సహస్రనామావళి మొదలైన పూజలు నిర్వహించి పెద్ద ఎత్తున వచ్చిన ఆర్యవైశ్య లకు తీర్థ ప్రసాదాలు సమర్పించి విందు భోజనం ఏర్పాటు చేసినారు అదేవిధంగా సాయంత్రం 6 గంటలకు కుంకుమార్చన లలితా సహస్రనామావళి మణిదీప వర్ధన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రథోత్సవం, చిన్నపిల్లలచే నృత్య ప్రదర్శన మహిళలచే పాటకచేరి వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ఆర్యవైశ్య సంఘ పెద్దలు తెలిపారు. ఆర్యవైశ్య సంఘం యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రధాన కూడలి లోని గాంధీ విగ్రహం వద్ద 2000 మందికి ప్రయాణికులకు, ప్రజలకు మజ్జిగ, తాగునీరు పంపిణీ చేశారు.

ఘనంగా పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలు

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల పంచాయతీ పరిధిలోని గుమ్మయ్య గారిపల్లి గ్రామంలో వెలిసిన గోవిందమాంబ సమేత శ్రీజగద్గురువు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలను ఏటా నిర్వహించడం ఆనవాయి తీగా వస్తోంది, ఈ నేపథ్యంలో బుధవారం వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలకు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు శ్రీకారం చుట్టారు. రెండురోజుల పాటు ఈ ఆరాధన ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు స్వర్గీయ వరలక్ష్మి స్వర్గీయ ఎర్రిస్వామి ఆచారి కుమారుడు నీలిమ కె అశోక్ కుమార్ఆచారి మరియు కుటుంబం సభ్యులు తెలిపారు. బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవాలు ప్రతి సంవత్సరం వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందనీ వారు పేర్కొన్నారు. బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవాలు సందర్భంగా స్వామి వారికి కల్యాణ మహోత్సవం, గురుపూజ, గణపతి పూజ, పుణ్యాహావఛనం, రక్ష బంధనం, కలశ స్థాపన, నవగ్రహ, పూజా హెూమం, అలంకార, అష్టోత్తర, పూజలు,మహానివేదన మహా మంగళ హారతితో పాటు తీర్థప్రసాదాలు భక్తులకు అందిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. అలాగే చివరిరోజు సాయంత్రం నుంచి స్వామి వారిని సతీసమేతంగా పల్లకీలపైన రథంపై ప్రత్యేక అలంకారణతో ఊరేగింపు ఉత్సవాలను నిర్వహిస్తామని ప్రతి ఏటా వైశాఖ శుద్ధి దశమి సందర్భంగా కలియుగ ప్రత్యక్ష దైవం కాలజ్ఞానం బోధకుడు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి. ఆరాధన కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం తమ తల్లిదండ్రులు స్వర్గీయ వరలక్ష్మి స్వర్గీయ ఎర్రిస్వామి ఆచారి కాలం నుండి ఆనవాయితీ వస్తున్నట్లు నిర్వాహకులు శ్రీమతి నీలిమ అశోక్ కుమార్ ఆచారి తెలిపారు. మండల ప్రజలు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామి వారి ఆరాధన కల్యాణ మహోత్సవాన్ని తిలకించాలని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు,అలాగే భక్తులకు అన్నదానం కార్యక్రమం పెద్దఎత్తున చేపడుతున్నట్లు నిర్వాహకులు అశోక్ కుమార్ ఆచారి తెలిపారు.

ఘనంగా వాసవి జయంతి ఉత్సవ వేడుకలు

విశాలాంధ్ర-రొళ్ల: మండల కేంద్రంలోని స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయములో బుధవారం వాసవి జయంతి,ఉత్సవ వేడుకలను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు వేకువజాము నుండే అమ్మవారికి సుప్రభాత సేవాలు అభిషేకాదులు నిర్వహించి వివిధ రకాల పూలమాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 102 గోత్రములకు తాంబూల సమర్పణ, సామూహిక అర్చన కుంకుమార్చన నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకులు భక్తులకు మహా మంగళహారతి,తీర్థ ప్రసాదాలు అందజేశారు.శ్రీ ఆర్యవైశ్య సంఘం వారిచే పానకము,పెసర పప్పు అన్నదానం నిర్వహించారు అలాగే సాయంత్రం నాలుగు గంటల నుండి పురవీధుల గుండా కన్యకా పరమేశ్వరి అమ్మవారిని రథంలో కూర్చోబెట్టి మేళతాళాలు మంగళ వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

ఇరిగేపల్లి అంగన్వాడీ కేంద్రంలో కిశోర్ వికాసం

విశాలాంధ్ర - అగళి : మండలంలోని ఇరిగేపల్లి అంగన్వాడి కేంద్రంలో బుధవారం సూపర్వైజర్ లీలావతి ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు అన్నపూర్ణ, సుధారాణిలు కిశోరి వికాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. బాల్య వివాహాల నియంత్రణపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాల్సిన అవసరం ఎంతైనావుందని తెలియజేసారు. 11 ఏళ్ళ నుండి 18 ఏళ్ళలోపు బాలికలను రిజిస్ట్రేషన్ చేసుకుని బాల్య వివాహాలు విద్య ఆరోగ్యం లోకపోషణ మొబైల్ ఆన్ లైన్ ద్వార కలిగే అనర్ధాలు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.

ఘనంగా వీరబ్రహ్మేంద్రుడి ఆరాధన గురుపూజ మహోత్సవం

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు వెంగమ నాయుడు కాలనీలో బుధవారం స్వామివారి 332వ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన గురు పూజ మహోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మండల ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి, శ్రీ లక్ష్మీ గోవింద మాంబ సమేత ఆలయ పండితులు ప్రత్యేక పూజలు అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. అనంతరం వందలాదిమంది భక్తులకు అన్నదాన కార్యక్రమంలో భక్తులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కిషోరి వికాసంపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-చిలమత్తూరు: చిలమత్తూరు మండలం దేవకేతేపల్లి సెక్టార్ కొర్లకుంటలో బుధవారం అంగన్వాడి సెంటర్ లో పోషణ పక్వాడ కార్యక్రమం కిషోర్ వికాసం కార్యక్రమం జరుపడమైనది సిడిపిఓ శాంతి ఆదేశాలు మేరకు సూపర్వైజర్ లలితమ్మ ఆధ్వర్యంలో తల్లులకి పోషణ పక్వాడా కార్యక్రమాన్ని మరియు కిశోర వికాసం నిర్వహించారు ఆమె మాట్లాడుతూ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నాము దీని ముఖ్య ఉద్దేశము గర్భవతులకి మరియు బాలింతలకు ఆ తర్వాత ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు సంరక్షణ పైన అవగాహన శరీర కార్యకలాపాలు లేకపోవడం వల్ల జరుగు నష్టాలపై అవగాహన కల్పించడం జరిగింది ఈ వెయ్యి రోజుల సమయంలో తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటే వారికి జీవితకాలం ఆరోగ్యం , పోషణ యొక్క ప్రయోజనాలు ఉంటాయని మంచి ఆహారపు అలవాట్లు జీవిత కాలం పురోగతికి మెట్లన్నీ తదితర అంశాలపై సూపర్వైజర్ లలిత లబ్ధిదారులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ కే జ్యోతి దేమకైతేపల్లి పంచాయతీ అంగన్వాడి కార్యకర్తలు మాలిన ఆనందమ్మ లలిత వాసవి మహిళా మండల్ సమాఖ్య తరపున భవాని ఏఎన్ఎం లీలావతి ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాసవి జయంతి రథోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - అగళి: స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయములో బుధవారం శ్రీ వాసవి జయంతి,రథోత్సవ వేడుకలను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు శంకర్ రావు వేకువజాము నుండే అమ్మవారికి సుప్రభాత సేవాలు అభిషేకాదులు నిర్వహించి వివిధ రకాల పూలమాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.102 గోత్రములకు తాంబూల సమర్పణ,సామూహిక అర్చన,కుంకుమార్చన నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకులు శంకర్ రావు భక్తులకు మహా మంగళహారతి,తీర్థ ప్రసాదాలు అందజేశారు.శ్రీ ఆర్యవైశ్య సంఘం వారిచే పానకము,పెసర పప్పు, అన్నదానం నిర్వహించారు. అలాగే సాయంత్రం నాలుగు గంటల నుండి పురవీధుల గుండా కన్యకా పరమేశ్వరి అమ్మవారిని రథంలో కూర్చోబెట్టి మేళతాళాలు మంగళ వాయిద్యాలతో ఆర్యవైశ్య మహిళల సంగీతం నృత్య నాట్యాల నడుమ ఘనంగా రథోత్సవ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

ఇరిగేపల్లి అంగన్వాడీ కేంద్రంలో కిశోర్ వికాసం

విశాలాంధ్ర - అగళి : మండలంలోని ఇరిగేపల్లి అంగన్వాడి కేంద్రంలో బుధవారం సూపర్వైజర్ లీలావతి ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు అన్నపూర్ణ, సుధారాణీ లు కిశోరి వికాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లీలావతి మాట్లాడుతూ బాల్య వివాహాల నియంత్రణపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాల్సిన అవసరం ఎంతైనావుందని తెలియజేసారు. 11 ఏళ్ళ నుండి 18 ఏళ్ళలోపు బాలికలను రిజిస్ట్రేషన్ చేసుకుని బాల్య వివాహాలు విద్య ఆరోగ్యం లోకపోషణ మొబైల్ ఆన్ లైన్ ద్వార కలిగే అనర్ధాలు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.అనంతరం కిశోర వికాసం సమ్మర్ క్యాంప్ పోస్టర్లను అవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఆశా కార్యకర్తలు,కిశోర బాలికలు, బాలికల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

కల్పవృక్ష, హనుమ వాహనాలలో ఊరేగిన చెన్నకేశవుడు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ ఆలయం వారి బ్రహ్మోత్సవ వేడుకలు 4వ రోజు దాతలు, భక్తాదులు, ఆలయ ఈవో వెంకటేశులు, అడహక్ కమిటీ చైర్మన్ చెన్నంశెట్టి జగదీశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం కల్పవృక్ష వాహనం, సాయంత్రం హనుమ వాహనంనకు అర్చకులు కోనేరాచార్యులు, మకరందబాబు, చక్రధర్‌లు ప్రత్యేక అర్చనలు, పూజలు చక్కటి అలంకరణ గావించారు. వాహనానికి ఉభయ దాతలుగా పూక సత్యనారాయణ అండ్ సన్స్, బండారు శ్రీనివాసులు, దాసరి నిరంజన్ కుమార్ యాదవ్ అండ్ సన్స్, గాండ్ల రామాంజనేయులు అండ్ సన్స్, దాశెట్టి నారాయణస్వామి అండ్ సన్స్, లక్ష్మీ నరసమ్మ, జిల్లా చిన్న రామయ్య కుటుంబ సభ్యులు, రాచర్ల మునయ్య వారి కుటుంబ సభ్యులు దాతలుగా వ్యవహరించారు. సాయంత్రం హనుమ వాహనం కు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఉభయ దాతలుగా బండి వేణుగోపాల్ కుటుంబ సభ్యులు వ్యవహరించారు. తదుపరి పట్టణ పురవీధుల గుండా ప్రత్యేకమైన వాహనంలో స్వామివారు ప్రజల దర్శనార్థం ఊరేగించారు. అన్నమయ్య సేవా మండలి అధ్యక్షులు పోరాల్ల పుల్లయ్య వారి శిష్య బృందం ఆలపించిన అన్నమాచార్య సంకీర్తనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉభయ దాతలతో పాటు పట్టణ పుర ప్రముఖులు, ఆలయ సిబ్బంది రామశాస్త్రి, మల్లికార్జున, భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జీవ వైవిధ్య పంటలపై అవగాహన

విశాలాంధ్ర-శింగనమల: మండల పరిధిలోని శోధన పల్లి యూనిట్ చిన్నమట్ల గొంది గ్రామంలో అనంతపురం జిల్లా గుత్తి డివిజన్ వ్యవసాయ శాఖ ఆదేశాల మేరకు సిటిఐఓ డిపిఎం,వి,లక్ష్మనాయక్,నవీన్ కుమార్‌ల ఆదేశాల మేరకు రైతు ఇగుడూరు అంజలి పొలంలో రెండు ఎకరాలలో పిఎండిఎస్ ఐదు రకాల ప్రధాన పంటలు 20రకాల జీవ వైద్య పంటలు విత్తనాలను బీజామృతంతో శుద్ధి చేసి ఘనజీవామృతంతో పాటు విత్తడం జరిగింది. పిఎండిఎస్ వల్ల ఉపయోగాలు భూమిలో అన్ని రకాల పోషకాలు అందుబాటులో ఉంటాయి, 50శాతం కలుపు రాదని, భూమిలో తేమ నిలువ శక్తి పెరుగుతుందని, భూమి కోతకు గురి కాదని, పంట దిగుబడి పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని సూచించారు, అనంతరం గ్రామస్తులతో జీవ వైద్య పంటలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నవీన్ కుమార్ రైతులు శోధన పల్లి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు ఖాతాదారులకు చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని రాయలచెరువు గ్రామంలో బుధవారం గ్రామీణ బ్యాంకు ఖాతాదారులకు ఓ దాత తన సొంత ఖర్చులతో చల్లటి తాగునీరు అందిస్తూ అందరి మన్నన పొందుతున్నాడు. గుత్తి రోడ్డు లోని ఫర్టిలైజర్స్ శ్రీనివాస ట్రేడర్స్ యజమాని కూచి సూర్యనారాయణ గ్రామీణ బ్యాంకు వద్ద కూల్ మినరల్ వాటర్ క్యాన్లు ఏర్పాటు చేసి అందరి దాహార్తి తీర్చుచున్నాడు. అసలే మండుతున్న ఎండల్లో బ్యాంకు పని మీద వచ్చే ఖాతాదారులు ఈ చల్లటి నీరు సేవిస్తూ దాత సూర్యనారాయణ మంచితనాన్ని మెచ్చుకుంటూ పలువురికి ఆయన ఔదార్యాన్ని చాటి చెబుతున్నారు.

ఘనంగా కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలో బుధవారం శ్రీ కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కన్యలతో కలశలను పురవీధుల గుండా ఊరేగించారు. ఈ క్రమంలో అమ్మవారికి ప్రత్యేక పూలతో అలంకరించి కుంకుమార్చన మహా మంగళహారతి అన్నసంతర్పణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.